వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 245 మంగళవారం | 02 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## సెంటిమెంటుతో మోసం

2లో..

బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం | ఎన్నికలు రాగానే ప్రజలముందు ప్రత్యక్షం
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



# 'కడియం'సార్.. మీకిది తగునా..!?

చెప్పేది శ్రీరంగ నీతులు..చేసేది..

కూతురుకోసం దిగజారుడు రాజకీయాలు

ద్రోహం చేయడమే నైజమా అంటూ మండిపాటు

సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు



నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం వరకూ డిప్యూటీ సీఎంగానే కాక మంత్రి పదవులు నిర్వహించిన నేత.. ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా విశేష అనుభవం.. ఎప్పుడు.. ఎక్కడ మాట్లాడినా నైతిక విలువలు గురించి చెబుతారు.. అవినీతి మరకలేని నేతనంటూ మీకు మీరే చెప్పుకుంటారు.. కుటుంబ రాజకీయాలకు నేను దూరం అంటారు.. ఇన్ని సుద్దులు వల్లెవేసే కడియం శ్రీహరి ప్రస్తుతం చేస్తున్న రాజకీయం ఏమిటీ..? కూతురుకోసం ఇంత దిగజారుడు అవసరమా..? అంటూ బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు విమర్శిస్తున్నారు. చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి రోత రాజకీయాలా అంటూ మండిపడుతున్నారు. దళిత కార్డు ఉపయోగించుకొని జనాలను దగా చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి బాబు చెంతన చేరిన నువ్వు ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి ఎన్నో అత్యున్నత పదవులను అనుభవించి నేడు ఆ పార్టీకీ ద్రోహం చేయడం తగునా అంటూ ప్రశ్నిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ లో సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభం



8లో

## ఘనంగా బొడ్రాయి మహోత్సవం

అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



8లో

## మీ అందరి జాతకాలు తెలుసు

బయట పెడితే తిరుగలేరు

పార్టీ దుస్థితికి పల్లా లాంటి వాళ్లే కారణం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



2లో

# 'కడియం' సార్.. మీకిది తగునా..!?



**చెప్పేది శ్రీరంగ నీతులు.. చేసేది..**

**కూతురుకోసం దిగజారుడు రాజకీయాలు**

**ద్రోహం చేయడమే నైజమా అంటూ మండిపాటు**

**సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయాలకు ప్రాణమిస్తానంటూ గొప్పగా చెప్పే మీరే ఇంతటి దిగజారుడు రాజకీయాలు చేయడం అవసరమా అంటున్నారు. దళితుడిగా బీఆర్ ఎస్ పార్టీలో ఎవరికి దక్కని గౌరవాన్ని కేసీఆర్ మీకిస్తే ఆ పార్టీకే వెన్నుపోటు పొడవడం న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. నాడు మీకు రాజకీయ భిక్ష పెట్టి మంత్రిగా అవకాశమిచ్చిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి చంద్రబాబునాయుడుకు వంతపాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడి ప్రత్యేక రాష్ట్రం సాకారమవుతున్న దశలో



చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచి నాటి టీఆర్ఎస్‌లో చేరారు. ఉద్యమకారులకు ప్రాధాన్యమివ్వకున్నా మీరు దళిత నేత అని భావించిన నాటి సీఎం కేసీఆర్ మిమ్మల్ని ఎంపీగా గెలిపించారు. ఆరు నెలలు తిరక్క ముందే డిప్యూటీ సీఎంగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్యను దించి మీకు అవకాశమిచ్చారు. ఎమ్మెల్సీగా రెండు సార్లు అవకాశమిచ్చారు. మీ ఆధిపత్యం కోసం ఎందరినో, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గ నేతలను రాజకీయంగా అణిచివేసి పదవులు అనుభవించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఈ ప్రభుత్వం ఆరు నెలలు కూడా ఉండదంటూ జోస్యం చెప్పావు. మా బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలున్నారు.. మేం తలుచుకుంటే బీజేపీ, ఎంఐఎం శాసనసభ్యులతోపాటు కాంగ్రెస్‌లోని కొందరు సభ్యులను కలుపుకుని సీఎంగా మళ్లీ కేసీఆర్‌ను అధికారంలోకి తీసుకొస్తామని చెప్పిన వంద రోజులకే అదే కాంగ్రెస్‌లో చేరడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట కాదా అని ప్రశ్నిస్తున్నారు. కారు గుర్తుపై గెలిచిన మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా మీ కూతురు కావ్యకు ఎంపీ టికెట్ కోసం హస్తం పార్టీలో ఎలా చేరుతారంటూ ప్రశ్నిస్తున్నారు. దీనిని నీతిబాహ్య చర్య కాదని ఎవరంటారు..? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దొంగ, లంగ అంటూ బూతులు తిట్టిన కడియం శ్రీహరి నేడు ఆ దొంగ చేతుల మీదుగానే పార్టీ కండువాలు మార్చుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబడుతున్నారు.

### ఇంత దిగజారుడు అవసరమా..?

బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన మీరు అధినేత కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు. మీ ఒత్తిడికి కేసీఆర్ తలొగ్గిన కేసీఆర్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌ను కాదని వరంగల్ ఎంపీ స్థానానికి మీ కూతురు కడియం కావ్యకు టికెట్ కేటాయించారు. వారం రోజులు గడవక ముందే బీఆర్ఎస్ గెలిచే పార్టీ కాదని చెప్పి కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరిపి అందులో చేరారు. మీ కూతురుకు టికెట్ ఇప్పించుకున్నారు. దీంతో ఇన్నాళ్లు కాంగ్రెస్ జెండా మోసి పార్టీ బలోపేతానికి ఎన్నో కష్టనష్టాలను అనుభవించి టికెట్ కోసం ఆశపడిన దొమ్మాటి సాంబయ్య, బొడ్డు సునీత, పరంజ్యోతి, రామగల్ల పరమేశ్వర్, పెరుమాండ్ల రామకృష్ణ, నమిండ్ల శ్రీనివాస్ వంటి నాయకులకు తీరని అన్యాయం జరిగింది. మీ అవకాశవాదం, ఊసరవెల్లి రాజకీయాలతో మాదిగ సామాజిక వర్గ నేతలు బలైపోతున్నారు. తొలుత బీఆర్ఎస్‌లో టికెట్ తెచ్చుకుని ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన మీరు నీతులు వల్లించడం ఏ మాత్రం తగదంటూ హితవు పలుకుతున్నారు. 2014లో మీకు రాజకీయ పునర్జన్మనిచ్చిన పార్టీ ఓడిపోయి కష్టకాలంలో ఉన్నప్పుడు అవకాశవాదంతో మీ కూతురు కోసం నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని గులాబీ పార్టీ నేతలే విమర్శిస్తున్నారు. కార్యకర్తల కాళ్లు కడిగి నెత్తిమీద చల్లుకున్నా తక్కువే. పుష్కరకాలం జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఏ నాడు 'జై తెలంగాణ' అనలేదు. మీరు ఏ బడిలో చదువుకున్నారో.. ఎక్కడ పాఠాలు చెప్పారో ఈ తరం వారికి తెలియదు. ఈ వయసులో కడియం శ్రీహరి చీటర్, చీడ పురుగు, నయవంచకుడు, ద్రోహి అని అనిపించుకోవడం అవసరమా.. ఆలోచించండి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

### మీకు ఇన్ని ఆస్తులు ఎక్కడివి..?

అవినీతి మరక లేని నేతనంటావ్..అక్రమార్జన అసలే లేదంటావ్. ఎవరైనా అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే ఒంటి కాలిపై లేస్తావ్. అవకాశం దొరికినపుడల్లా నైతిక విలువల గురించి మాట్లాడే మీకు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయంటూ జనం ప్రశ్నిస్తున్నారు. దేవునూరులో భూములు, ఎక్సైజ్ కాలనీలో పెద్ద భవంతి ఎలా వచ్చిందో చెప్పాలంటున్నారు. ఓడిపోయే పార్టీ వద్దనుకున్నవ్. అందుకే పార్టీ మారిన అని చెప్పుకుంటున్నవ్. మీ జీవితమంతా ఏది అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడమేనా అని ప్రశ్నిస్తున్నరు. అవకాశాలు అందరికీ వస్తాయని.. కానీ వాటిని ఎలా ఉపయోగించుకుంటున్నామనేదే ముఖ్యమని సెలవిస్తున్నారు. మీరు అధికార దాహంతోనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారనే విమర్శల్లో నిజం లేదా అంటున్నారు.

### దమ్ముంటే రాజీనామా చేయాలి..

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే మీరు.. అస్తమానం విలువల గురించి మాట్లాడే మీరు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఒంటరిగా మళ్లీ పోటీ చేసి గెలువాలంటూ హితవు పలుకుతున్నారు. అప్పుడు మీ సత్తా అన్ని రాజకీయ పార్టీలకు తెలుస్తుందంటున్నారు. మీ అవకాశవాద రాజకీయాలు, పెత్తందారీతనంతోనే తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, పసునూరి దయాకర్ వంటి వారు బీఆర్ఎస్‌ను వీడారని విమర్శిస్తున్నారు. కడియం శ్రీహరి మాదిగ ద్రోహి అంటూ ఇప్పటికే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిప్పులు చెరుగుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కడియం శ్రీహరికి గుణపాఠం చెబుతామని, కాలుకు గజ్జెకట్టి ఆటపాటలతో ప్రజలను చైతన్యపర్చి ఓడిస్తామని రసమయి శపథం చేశారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఊరూరా తిరిగి చావుడప్పు మోగిస్తామంటూ హెచ్చరిస్తున్నారు.

# మీ అందరి జాతకాలు తెలుసు

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేసీఆర్ ఈ దుస్థితికి రావడానికి పల్లా లాంటి వాళ్లే కారణమని కడియం శ్రీహరి ఆరోపించారు. పల్లా నాపై చేసిన ఆరోపణలను ఆధారాలతో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే జనగామ చౌరస్తాలో బట్టలు ఊడదీసి నిలపెడుతానంటూ హెచ్చరించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నిప్పు తొక్కిన కోతిలా ఎగురుతున్నాడని విమర్శించారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ అందరి చరిత్రలు తెలుసు.. నేను బయట పెడితే రాష్ట్రంలో తిరగలేరు.. కానీ నేను బయటపెట్టను. నేను మీలా దిగజారి మాట్లాడనన్నారు. మీలా అక్రమంగా సంపాదించిన ఆస్తులను చూపెడితే ప్రభుత్వానికి రాసిస్తానంటూ సవాల్ విసిరారు. రాజకీయాల నుంచీ తప్పుకుంటానన్నారు. మంద కృష్ణ తప్పుడు నిర్ణయాలతో ఎంఆర్ పీఎస్ పది ముక్కలైందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అనేక కారణాలు ఉన్నాయని కడియం శ్రీహరి ప్రకటించారు. మాపై నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. దేశంలో నియంతృత్వ బీజేపీని ఓడించేశక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ఒక అంబేద్కర్ వాదిగా రిజర్వేషన్ లు పది కాలాలపాటు ఉండాలనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. అయినా నాతోనే ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి ప్రజలు నన్ను గెలిపించారు. ప్రతి పక్షంలో ఉంటే ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయలేనని భావించి కాంగ్రెస్ కండువా కప్పుకున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడినందుకు బాధగా ఉన్నప్పటికీ అభివృద్ధి కోసం తప్పలేదన్నారు. అనేక మంది పార్టీలు మారారు. కానీ నా విషయంలో విపరీత ధోరనితో మాట్లాడుతున్నారు. నిన్నటివరకు వారితోనే ఉన్న నేను వారి లాగా దిగజారి మాట్లాడనన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి చేసినా అని చెప్పుకునే ఎర్రబెల్లి మనుమరాలు వయసున్న మహిళ చేతిలో ఓడిపోయాడని ఎద్దేవా చేశారు. నీకు సిగ్గు అనిపిస్తలేదా అంటూ ప్రశ్నించారు. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చిన తన కూతురు డాక్టర్ కడియం కావ్యను నిండు మనసుతో దీవించాలని కోరారు.

### టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరామని కడియం కావ్య ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినదుకు పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వాంచాలని కోరారు. మా నాన్న పేరు నిలబెట్టే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

# సెంటిమెంటుతో మోసం

**బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం**

**ఎన్నికలు రాగానే ప్రజలముందు ప్రత్యక్ష్యం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నీళ్ళు, నిధులు, నియామకాల సెంటిమెంటుతో బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం హనుమకొండలోని అశోక కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో నగరం మునిగిపోయినా ప్రజలను పరమర్శించి ఆర్థిక సాయం అందించింది లేదని విమర్శించారు. మళ్ళి పార్లమెంట్ ఎన్నికలు అనగానే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో కొత్త నాటకానికి తెరలేపుతూ రోడ్లపై పడుతున్నారని ఆరోపించారు. కాజీపేట రైల్వే జంక్షన్ వెనుకబాటుకు మోడీ, కేసీఆర్ లే కారణం అన్నారు. కాజీపేట రైల్వే క్రూ కంట్రోల్ నుంచి క్రూ లింకుల తరలింపును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లలో చేయని అభివృద్ధిని మేము నాలుగు నెలల్లో చేసి చూపించామన్నారు. వరదలతో భూపాలపల్లి సమీపంలోని మొరంచపల్లి ఊరు మొత్తం కొట్టుకుపోయినా ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్, మంత్రీ కేటీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. స్టేషన్ ఘన్పూర్ లో ఏడు ఎకరాలు ఎండిపోయాయంటూ సినిమా చూపిస్తున్నారు. దాని పాపం మీది కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం మేడిగడ్డ కుంగి పోతుందని నీళ్ళు వొదిలి పెట్టిన పాపం మీది కాదా అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడవక ముందే పంటలు ఎండిపోతున్నాయి, రైతులు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్, హరీష్ రావు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులకు బుద్ది, జ్ఞానం ఉంటె ఈ విధంగా మాట్లాడరన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటి స్కీమ్ లు ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే బుద్దిచేబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి శ్రీనివాస్ రావు, గుంటి కుమారస్వామి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, చీకటి శారద ఆనంద్, మామిండ్ల రాజు, మానస రాంప్రసాద్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, మొహమ్మద్ అంకుష్, నాయిని లక్ష్మా రెడ్డి, మీర్జా అజీజుల్లా బేగ్, బంక సరళ, బొమ్మతి విక్రం, డాక్టర్ శ్రవణ్, బంక సంపత్ యాదవ్, కుమార్ యాదవ్, మౌటం సత్యనారాయణ, అలువాల కార్తీక్, మహమ్మద్ ముస్తాక్ నేహాళ్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద అంబేద్కర్ విద్యార్థి సమైక్య, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా మందా నరేష్ బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ మాట్లాడుతూ దళిత నాయకత్వాన్ని అణచి వేస్తూ వారి త్యాగాల పునాదుల మీద వివిధ పార్టీల నుంచి టికెట్ తెచ్చుకుంటూ గెలుస్తూ పదవులు అనుభవిస్తూ అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దళిత జాతి నాయకులను ఎదగకుండా అణగదొక్కిన ఏకైక వ్యక్తి కడియం శ్రీహరి అని ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీలో ఉన్న దళితులను వారిని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పైకి మాత్రం నేను ఒక దళితున్ని అని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్న కడియం శ్రీహరి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వాళ్ల కుమార్తె కడియం కావ్యను చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ వరంగల్ పార్లమెంట్ టికెట్ విషయంలో పునరాలోచించి వెంటనే వరంగల్ పార్లమెంటు సీటును మాదిగలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక పార్టీ నుంచి గెలిచి మరొక పార్టీ పోయిన కడియం శ్రీహరి వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. దళిత ద్రోహి కడియం శ్రీవారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంఘ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, కుమ్మరి శ్రీనాథ్, జూపాక చరణ్ ఎల్తురి సాయికుమార్, ఓదెల అరిస్టాటిల్, జీవన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాల జయశ్రీకి ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వేశ్వర అవార్డు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని హంపి నాట్య కళానిలయం ప్రిన్సిపాల్ పెండ్యాల జయశ్రీకి ప్రతిష్మాత్మకమైన ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వేశ్వర అవార్డును ప్రదానం చేశారు. సోమవారం భువనగిరిలో శ్రీ వాగ్దేవి విద్యా సంగీత కళా నాట్య సంస్కృతి సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర యాదవ్ ఈ అవార్డులు ఆమెకు అందజేశారు. ఆమెతో పాటు 20 మంది శిష్య బృందానికి నాట్య రవళి అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న జయశ్రీని, వారి శిష్య బృందాన్ని పలువురు అభినందించారు.

## మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ ఓ సిటీ రోడ్డులో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ ఈనెల 17న శ్రీ సీతారామ కళ్యాణం సందర్భంగా మన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. దేవాలయానికి అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు ప్రభుత్వం తరఫున ఇవ్వడానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కూచన ఏకాంబరం, మామిడాల సతీష్ కట్టర్, మీసాల ప్రకాష్, కూచన రవీందర్, కుడికాల కోటి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి కోటి ఉత్తరాలు

### ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలి

### సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, కేయూ :** వ్యక్తిగత అవసరాలు, ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశం వెళ్లే వారు నిత్యం రైలు ప్రయాణం చేసే వారు ఒకటి లేదా రెండు జనరల్ బోగీలో ప్రయాణం చేయడం ఎంతో ఇబ్బందితో కూడుకొన్నదని రైలులో అయిదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో అయిదు సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం విశ్రాంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి విద్యాసాగర్ అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, సుఖమయ ప్రయాణం కోసం ప్రతి రైలుకు అయిదు సాధారణ బోగీల ఏర్పాటు చేయుటకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రైలులో అయిదు జనరల్ బోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు, వాకర్స్ ఉద్యమానికి మద్దతు తెలిపి ఉత్తరాలు రాశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు వేముల బాలసుందర్, పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, జాతీయ అవార్డు గ్రహీత వేణుమాధవ్, పద్మ బ్రాహ్మణ సంఘం నాయకులకు కృష్ణశాస్త్రి, అవయవ దాతల సంఘం నాయకులు మల్లారెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, గంగాధర చంద్రయ్య, కొమ్ము నరేష్, బెడద నారాయణ, డిష్ శ్రీను, కొమ్ము అశోక్, కిషన్ నాయక్, శ్రీనివాసు, వేణు, రామయ్య తదితరులు పాల్గొనగా సుమారు 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ ఆఫీస్ డబ్బాలో వేశారు.

## జూనియర్ అసిస్టెంట్‌కు ఘనంగా వీడ్కోలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** కాజీపేట పట్టణం మడికొండలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన మెట్టుగుట్టపై గల శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కల్వల రామకృష్ణారావుకు సోమవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉద్యోగ విరమణ తదుపరి వారు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కే. శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్ ఆధ్వర్యంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయ శర్మ వేద ఆశీర్వచనం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే 3న బుధవారం ఉదయం 07:46 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మండపంపై, రామ కోటి స్థూపంపై శిఖరం పునఃప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం పూర్ణాహుతి వైఖానస ఆగమోక్తంగా నిర్వహించబడునని తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వాహణధికారి శేషు భారతి కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బైరి రాజు, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి నేశ్వరి, ఆలయ సిబ్బంది, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థాన అర్చక సిబ్బంది, మడికొండ గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని కాలనీల నుంచి వివిధ పార్టీల నుంచి పలువురు సూరం రాజు, మాధవి ఆధ్వర్యంలో సుమారు 100కి పైగా బీజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తనకు ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలను నన్ను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ 14 వ డివిజన్ ను ఎమ్మెల్యే గా ఉన్నపుడు అన్నిరకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ఈ డివిజన్ నుంచి మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు రుపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. పార్టీలో చేరిన వారిలో సిలువేరు పుష్ప, అనిత, లలిత, రాణి, పుష్ప, ప్రమీల, సరిత, స్రవంతి, గీత, దివ్య, జ్యోతి, లక్ష్మి, శిరీష, దండు మల్లికాంబ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కలెక్టరేట్ కార్యాలయంలోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశానుసారం మహబూబాబాద్ జిల్లాలో ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం, పంటలకు నీటిని అందించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు మాలోతు కవిత, శంకర్ నాయక్ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాలోతు కవిత మాట్లాడుతూ ప్రభుత్వం నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణమన్నారు. కరువును నివారించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయడం లేదని మండిపడ్డారు. దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది సర్కారు తీరని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పొలం బాట పట్టాకే సర్కారు పంటల విషయంలో కళ్లు తెరిచిందన్నారు. బీఆర్ఎస్ పోరాటాల వల్ల రైతులకు కొంత ఊరట కలుగుతుందని తెలిపారు. వడగళ్లు, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని, వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బోగస్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మమ్మల్ని విమర్శించే హక్కు లేదని మండిపడ్డారు. దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతుల ఆత్మహత్యలపై కూడా జోకులు వేస్తున్నారు. విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కవిత, ఎమ్మెల్సీ రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రెడ్డి నాయక్, హరిప్రియ, రామన్ రెడ్డి, మార్నింగ్ వెంకన్న, ఎండీ ఫరీద్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుందని, తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాధితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్ కు ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ ని మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అందించారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని ఆయన తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ను తయారు చేశామని తెలిపారు. ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరగాల్ల మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కరుణాకర్, సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పాలన

## మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు ప్రతీక అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా వివక్ష, అణచివేతను నిరసిస్తూ ఆయన ప్రదర్శించిన పోరాట పటిమను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. నియంతృత్వ రాచరికాన్ని ఎదిరించి, గోల్కొండ గద్దెనెక్కి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, జనరంజక పాలన సాగించిన పాపన్న గౌడ్ అసమాన పోరాట యోధుడని, మేధో సంపన్నుడు అని మంత్రి సురేఖ కొనియాడారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఎండీ వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్, విద్యుత్ భవన్ ముందు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ కార్యాలయం ముందు చలి వేంద్రం ప్రారంభించడం, ప్రతి ఏటా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. పాదచారులు, వాహన చోదకులు, దాహార్తిగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీజీఎంలు తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నార్ల సుబ్రమణేశ్వర్ రావు, అధ్యక్షుడు ఎం. ఇంద్రసేనా రెడ్డి, సహాయ ప్రధాన కార్యదర్శి పి.మల్లికార్జున్, కంపెని సలహాదారుడు జె.మధుసూదన్, మహిళా ప్రతినిధిలు జ్యోతిర్మయి, సర్కిల్ సెక్రటరీలు అనిల్ కుమార్, వంశీ కృష్ణ, తరుణ్, రాజు, సతీష్, మిగతా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తాం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** పెద్దఎత్తున మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. మంగళవారం గాంధీభవన్ లో పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సుమారు వేయి మంది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ డోర్ లు తెరుస్తాం పాలకుర్తి బీఆర్ఎస్ ను ఖాళీ చేస్తామన్నారు. పాతవాళ్లు ఎవరూ.. అనవసరంగా పరేషాన్ కావద్దని, మీరు పడిన కష్టం మాకు తెలుసని, మీ వెంట మేము ఉంటామన్నారు. పార్టీకోసం కష్టపడండి ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో లక్ష మెజారిటీ అందించాలి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన గుద్దేటి నర్సయ్య (43) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న గొర్రె, మేకల వ్యాపారంలో అప్పుల పాలైయ్యాడు. దీంతో అప్పుల వాళ్లు తిరిగి డబ్బులు అడుగుతుండడంతో ఒత్తిడికి గురై గత ఏడాదిగా మద్యం సేవిస్తూ తరుచూ భార్య, పిల్లలతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన నర్సయ్య గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చిన్న వయసు లోనే మృతి చెందడంతో భార్య పిల్లలతో పాటు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ 21వ డివిజన్ ఎల్బీనగర్ లోని ప్రభుత్వ చారుబౌలి పాఠశాలలో మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాల కన్వీనర్ ఎర్రబెల్లి నరసింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ అధ్యక్షురాలు గోరంట్ల లక్ష్మి, ఆర్పీ విమల, పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. అలాగే విద్యాభివృద్ధి కోసం తీసుకోవలసిన వాటిపై వివరించారు. విద్యా సంవత్సరంలో జరగనున్న వార్షిక పరీక్షలతో పాటు రానున్న విద్యా సంవత్సరంలో నూతన విద్యార్థుల అడ్మిషన్లపై వివరంగా చర్చించారు. కార్యక్రమంలో గోరంటల రాజు, ఉపాధ్యాయులు కవిత, తిలక్, అశోక్, ఆరే రమేష్, హరికృష్ణ, అలీ, నీరజ, లక్ష్మి, స్వప్న, సుకన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉచిత మధుమేహ వైద్య శిబిరం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ సమీపంలోని వాసవీ కాలనీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. వరంగల్ ప్రజలు సంరక్ష హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య వంతమైన సమాజం కోసం షుగర్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించి అప్రమత్తం గా ఉండాలని ముఖ్య అతిథి గా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ బస్వారాజ్ కుమార్ కోరారు. షుగర్ వ్యాధి వలన శరీరం లోని అన్ని అవయవాలు మెల్లగా దెబ్బతింటాయని , షుగర్ వ్యాధి నియంత్రణలో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఈ క్యాంప్ లో 101 మందికి (స్త్రీ, పురుషులకు) ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలందించారు. అందులో 40 మందికి మధుమేహం, రక్తపోటును (క్రొత్తవి, పాతవి )గుర్తించారు. సంరక్ష హాస్పిటల్ వారిచే వరంగల్ లో 21 చోట్ల , వేరువేరు తేదీలలో 'ఉచిత డయాబెటిక్ (మధుమేహ) స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవి కిరణ్, శ్రీదేవి, మహేష్, రమేశ్, మహేష్, సుమలత, సారిక, రమాదేవి, రజిత తదితరులు పాల్గొని వైద్య శిబిరంలో సేవలందించారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేసి బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, పవన్, నరసింహచారి, శ్రీకాంత్, సుమంత్, పోశాలు, గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో మహేశ్వరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2183లతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దీనిని వినియోగించుకోవాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ కుమారస్వామి, వీవో గ్రామైక్య సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మసీదు కమిటీ ఇఫ్తార్ విందు

**వరంగల్ వాయిస్, పరకాల :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పరకాల పట్టణం, పరకాల, నడికూడ మండల పరిధిలోని ముస్లిం సోదరులకు "పరకాల పట్టణంలోని జామా మసీదు ఆవరణలో బుధవారం సాయంత్రం 6:00 గంటలకు మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో "ఇఫ్తార్ పార్టీ"ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ పార్టీకి ముఖ్య అతిథులుగా పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొంటున్నారు. ముస్లిలందరూ అధిక సంఖ్యలో ఇఫ్తార్ పార్టీలో పాల్గొనాలని ఆహ్వానించారు.

## రావు పద్మను కలిసిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, మడికొండ :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను మంగళవారం మడికొండ 46వ డివిజన్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త తామే అభ్యర్థి అనుకోని, తమ తమ పోలింగ్ బూతులలో అహర్నిశలు కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ కార్యకర్తలే కమల వికాసానికి పునాది అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు పోనగోటి వెంకట్ రావు, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం మహేందర్, తక్కళ్లపల్లి నిఖిల్ రావు, గద్దం కుమార్, దార ధనుంజయ్, బుర్ర నరేష్, చట్ల అజయ్, దారెంగుల రాజేష్, దుపెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి




**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వైద్య అధికారులతో కలిసి నెలవారీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారికి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మండలలలో ఉండే ప్రాథమిక వైద్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆశ వర్కర్ పాత్ర కీలకంగా ఉంటుందని ప్రజలకు ఆరోగ్య సూత్రాల విషయంలో ప్రజలను అవగాహన పెంచే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని, ఆశా వర్కర్స్ కు ప్రత్యేకంగా శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం కోసం వచ్చేవారికి అన్నిరకాల సదుపాయాలు కల్పించాలన్నారు.ఎమర్జెన్సీ సమయంలో 108 వాహనాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య, ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీష్, సీహెచ్‌సీ ఏటూరునాగారం వైద్యాధికారి డాక్టర్ సురేష్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఏటూరునాగారం డాక్టర్ క్రాంతి కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్, డాక్టర్ రవీందర్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, తాడ్వాయి :** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తాడ్వాయిలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలుపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు లేకుండా శుభ్రపరచాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటీపీ కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని, ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకొని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డీపీవో విజయ్ చంద్ర, డీసీఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో రవీందర్, ఎల్ డీఎం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మల్ల కట్టయ్య జయంతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దళిత రత్న, ప్రజా రత్న, భీమ్ రత్న అవార్డుల గ్రహీత తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ మాజీ సభ్యుడు, భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్యదర్శి ఉపాసక బొమ్మల్ల కట్టయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఉపాసక బొమ్మల్ల కట్టయ్య జయంతి ఉత్సవాలు కార్యక్రమం మహనీయుల విగ్రహాల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ భవన్ కమిటీ, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి బుద్ధ వందనం గావించి ఆ తదనంతరం ఉపాసక బొమ్మల్ల కట్టయ్య స్మారకంగా బీకే ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా, ప్రజా కార్యక్రమాలు చేసేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు కట్టయ్య కుమారుడు బీఎస్ఐ, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల్ల అంబేద్కర్ తెలిపారు. అదేవిధంగా మంగళవారం సుమారు వందమంది విద్యార్థులకు నూతన బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల రవి, రమాదేవి, అనిశెట్టి రజిత పాల్గొని కట్టయ్య సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమార్తె తరాల రాజమణి, కారంశెట్టి సుజాత, బొమ్మల్ల గౌతం, వార్డు పెద్దమనిషి కదారి కుమార్, బీఎస్ఐ నాయకులు కృష్ణస్వామి, ఎల్లయ్య, జానపట్ల సారయ్య, సురేందర్, వెంకన్న, మహంకాళి, యాదగిరి, జక్కుల రాజు, భాస్కర్, కుమార్ స్వామి, ఐలయ్య, రమేష్ బాబు, కుటుంబ సభ్యులు సిద్ధు, రవితేజ, వార్డులోని యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖర్గే, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో మంద రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ పరకాల నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే అందులో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మాలల పార్టీగా మారిందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన మాలకులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంది అయ్యాడని అన్నారు. మాదిగల జనాభా 75 శాతం ఉన్న ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను అణిచివేతకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక్క మాదిగ బిడ్డను కూడా ఎదగనీయలేదన్నారు. మాదిగనని చెప్పుకుంటూ కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని పెంచుకున్నాడని, ఇపుడు వరంగల్ పార్లమెంట్ ఎంపీ సీటు తన కూతురికి కావ్యకు ఇప్పించడం మాదిగలకు చేసిన తీవ్ర అన్యాయమే అని తీవ్రంగా హెచ్చరించారు. మాదిగ కులస్తులు కడియం కావ్యను ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతళ్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు ఏక్ శంకర్ మాదిగ, జిల్లెల్ల మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుముల పూర్ణయ్య మాదిగ, దామెర మండల అధ్యక్షుడు గజ్జి మధు, ఆత్మకూరు మండలం ఇంచార్జి గోవింద రవికుమార్ మాదిగ, పరికి విజయ్ మాదిగ, రఘు మాదిగ, ప్రసాద్ మాదిగ, ప్రదీప్ మాదిగ, వినయ్ మాదిగ, నాగరాజు మాదిగ, జైపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రేగొండ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడిగా సామల తిరుపతి రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి రేగొండ మండలం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడిగా సామల తిరుపతి రెడ్డి (ఆంధ్రజ్యోతి) నియమించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టెం కోటి లింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోటి లింగం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసేందుకు కృషి చేద్దామని అన్నారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి విషయంలో ముందుండి పాత్రికేయుల సమస్యలపై పోరాడుతానని, యూనియన్ మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు బండి కమలాకర్, కోశాధికారి రహీమ్ పాషా, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సభ్యులు బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## కేయూలో విద్యార్థుల భారీ ర్యాలీ
## వీసీ బిల్డింగ్ ముందు ధర్నా



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్ యూ, గిరిజన విద్యార్థి సంఘం, ఏబీఎస్ఎఫ్ బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేయూ లైబ్రరీ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి, బీసీ బిల్డింగ్ ముందు గంటసేపు ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, గిరిజన విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు నాయక్, ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంద నరేష్, బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి బొట్ల మనోహర్ లు మాట్లాడుతూ కేయూ లైబ్రరీలో పేరుకుపోయిన సమస్యల వలన పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల చదువులకు ప్రధాన ఆటంకంగా మారుతున్నాయని, సంబంధిత యూనివర్సిటీ అధికారులు స్పందించి లైబ్రరీలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లైబ్రరీలో విద్యార్థులకు తక్షణమే చల్లటి మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి పది గంటల వరకు లైబ్రరీ నీ కొనసాగించాలని, లైబ్రరీలో ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పించాలని, విద్యార్థులకు 2 వందల కుర్చీలు, ఫ్యాడ్స్ తో పాటు ఫ్యాన్స్ ,లైట్స్ ఏర్పాటు చేయాలని, బాత్రూమ్స్ రోజుకు మూడుసార్లు క్లీన్ చేయించి వాటర్ సౌకర్యం ఉండేటట్లు చూడాలని, లైబ్రరీలో అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన బుక్స్ మరియు మాస పత్రికలు ఏర్పాటు చేయాలని, రోజువారి న్యూస్ పేపర్లను క్రింది రూములోనే విద్యార్థులు చదువుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ తక్షణమే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ట్యాంకర్ల ద్వారా కల్పిస్తామని, పది రోజుల్లో బోర్ వేసి వాటర్ ప్లాంట్ ను శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేస్తామని, లైబ్రరీలో నెలకొన్న సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో పాటు, ఎస్ డీఎల్సీ డైరెక్టర్ ఆచార్య వి.రామచంద్రం, కేయూ ప్రిన్సిపాల్ బి. సురేష్ లాల్, తదితరులు విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, కచర, మచ్చ పవన్ కళ్యాణ్, కుమార్ రాథోడ్, నరేందర్, కిరణ్, సాయి, శ్రావణ్, సోమేశ్, పృథ్వీరాజ్, ప్రసాద్, శశి, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, ప్రియాంక, సురేఖ, సంధ్య, రాజశ్రీ, సానియా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామికి అభిషేకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మట్టేవాడ శ్రీ వేణు గోపాలస్వామి గుడిలో మంగళవారం 25 కలషాలతో స్వామి వారికి అభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం 6:00 గంటలకు డాక్టర్ సోమా శ్రీధర్, డాక్టర్ నాగబండి దినేష్ గార్లతో జ్యోతి ప్రజ్వలన, అంకురార్పణ, రక్షబంధనం, దీక్ష స్వీకరణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ ఠయ్యాలా రాఘవాచార్యులు, శ్రీమాన్ ఆరుట్ల రామాచార్యులు, కమిటీ అధ్యక్షుడు యిరుకుల్ల రమేష్, మాజీ కార్పొరేటర్ తోట నవీన్ కుమార్, పబ్బ విశ్వప్రసాద్, బేజుగం రజినీకాంత్, కొత్త వెంకటకృష్ణ, యిరుకుల్ల నాగేశ్వర్ రావు, పాలరాపు పనేష్, దివ్వెల నాగరాజు, శ్రీనివాస్, నీలా రాజన్న, అయిత రాజేశ్వర్ రావు, పబ్బ కిషోర్, గుండా రాజేష్, మహిళ భక్తబృందం పాల్గొన్నారు

## బీజేపీని ఓడించడమే దళితుల లక్ష్యం




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** పదేళ్ల బీజేపీ పరిపాలనలో దళితులపై 300 రెట్లు దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి దళితులకు జీవించే హక్కును కూడా దూరం చేస్తుందని, అందుకే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ చిత్తుచిత్తుగా ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని డీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మగళవారం రోజున బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో డీహెచ్ పీఎస్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్ యూపీ, మధ్యప్రదేశ్, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో దళితులపై దారుణమైన హింస కొనసాగుతుందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని మనువాద మతోన్మాదుల ముందు తాకట్టు పెట్టవద్దన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, పట్నం స్వామి, కొమురయ్య, సుభాష్, లత, కవిత, లక్ష్మమ్మ, వనజ పాల్గొన్నారు.

# దేశం కోసం మరోసారి మోదీ రావాలి

## బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రధాని మోదీని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్ధమయ్యేందుకు రేగొండ మండల కేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో రేగొండ బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి అధ్యక్షతనలో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రేగొండ, గొరికొత్తపల్లి, శాయంపేట మండల బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలతో కలిసి సన్నాక సమావేశం నిర్వహించగా బీజేపీ వరంగల్ పార్లిమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థిగా



అధిష్టానం తన పేరును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాషాయ జెండా ఎగరవేస్తామనే నమ్మకం మీ అందరిని చూస్తుంటే కలుగుతుందన్నారు. రేపటి మన తెలంగాణ భవితను మార్చబోతుంది ఈ గెలుపెనని అన్నారు. ఈ వరంగల్ సీట్ ప్రధాని నరేంద్ర మోదీ కి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తకు ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడునూతుల నిశీధర్ రెడ్డి, పార్లమెంట్ ప్రబారి మురళీధర్ గౌడ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగపురి రాజమౌళి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద రావు, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు, బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలిప్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, ముచ్చర్ల :** హసన్ పర్తి మండలం 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామంలో ముచ్చర్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 30 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కుల, మతాలకు అతీతంగా సుపరిపాలన చేశాడని తెలిపారు. గోల్కొండ కేంద్రంలో 12 మందితో మొదలుపెట్టిన సైన్యం 30 వేల మందితో 8 సంవత్సరాలు పాలించి 21 కోటలను నిర్మించాడని పేర్కొన్నారు. నాడు 1910లో సంవత్సర మొగలు సైన్యం చుట్టూ ముట్టినప్పుడు వారి చేతిలో బలి పశుకావద్దని పాపన్న చేతిలోని బల్లెం తీసుకొని ఆత్మ బలిదానం చేసుకున్న వీరుడని కొనియాడారు. భారతదేశ ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన ఆశయాలను కొనసాగించాలని ముచ్చర్ల గ్రామ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాబేటి రమేష్ గౌడ్, చిర్ర సాంబయ్య, చిర్ర రాజు గౌడ్, చల్లా వెంకట్ రెడ్డి, చిర్ర సత్యం, చిర్ర రాజేందర్, బొమ్మ రమేష్, చిర్ర చిరంజీవి, ఆరెల్లి సతీష్, చిర్ర అశోక్, రాపర్తి రాజేందర్, చిర్ర సంపత్, చిర్ర నాగరాజు, చిర్ర రామన్న గౌడ్, సూర ప్రమోద్, చిర్ర రాజేష్, బొమ్మెర వంశీకృష్ణ, చిర్ర నరేష్, ఆరెల్లి మనీష్, తేలుకుంట్ల సతీష్, రాజేష్, బూర శ్రీధర్, అట్టికం శ్రీనాథ్, మట్టెడ రాజు, మట్టెడ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరికోల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నకు పూలమాల వేసి పండ్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా గౌడ కుల సంఘం పెద్దమనిషి పోషాల సమ్మయ్య గౌడ్, పోశల అశోక్ గౌడ్, తాళ్లపల్లి రాజు గౌడ్, తాళ్లపల్లి సంతోష్, పోశాల సుదర్శన్ గౌడ్, టి.మొండయ్య, వి.రామచంద్ర గౌడ్, టి.సదానందం గౌడ్, పి.రాజు గౌడ్, వి.మల్లయ్య గౌడ్, సీహెచ్ స్వామి గౌడ్, టి.రఘు గౌడ్, టి. రాములు గౌడ్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మొగలుల ఆగడాలపై, ఆకృత్యాలు పై పోరాడిన బహుజన చక్రవర్తి సర్వాయి సర్ధార్ పాపన్న గౌడ్ అని స్వామీ వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు చేబెల్లి మహేందర్ అన్నారు . మండలంలోని అన్నారం గ్రామంలో సర్వాయి సర్ధార్ పాపన్న 314వ వర్ధంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాళికుడు అని శివాజీ మొగలుల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పొరడాడో, తెలంగాణలో పాపన్న కూడా 1687-1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యుద్ధ వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బత్తిని జలంధర్ గౌడ్, బుర్ర సంతోష్, చెలుకలపెల్లి జంపయ్య, దొంతమల సుధాకర్, గుండా సాయిలు, శరభందం, రాజబాబు, అజయ్, దశరథం, యకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ అబ్బవరంతో హనుమాన్ మేకర్స్ మూవీ ?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఆయన హీరోగా వచ్చిన గత సినిమాలేవి ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. చివరగా ఆయన హీరోగా వచ్చిన మూవీ రూల్స్ రంజన్. తమిళ దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. నిజానికి ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకున్నాడు కిరణ్ కానీ, రిజల్ట్ మాత్రం మారలేదు. ఈ సినిమా విడుదలై ఆరు నెలలు గడుస్తున్నా మరో సినిమాను ప్రకటించలేదు కిరణ్. అయితే తాజాగా కిరణ్ అబ్బవరం సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హనుమాన్ మేకర్స్ అప్పట్లో కిరణ్ అబ్బవరంతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ప్రీ ఇండిపెండెన్స్ బ్యాక్డ్రాప్ లో రానున్న ఈ సినిమాను భారీ తెరకెక్కించనున్నారు అనే టాక్ నడిచింది. కానీ, ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ సినిమా ఉంటుందా? ఉండదా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక హనుమాన్ మేకర్స్ విషయానికి వస్తే.. ప్రస్తుతం వారి చేతుల్లో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటిలో హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్, అధీర సినిమాలు ఉన్నాయి. వీటితోపాటు మెగా హీరో సాయిధరమ్ తేజ్, నితిన్ లతో కూడా వరుస సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో కిరణ్ అబ్బవరం సినిమా ఉండకపోవచ్చు అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.





# బ్లాక్‌బ్లస్టర్ కావాలి



## మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు


విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్స్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ – సీతారామం సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో నాకు ఇంత గొప్ప కెరీర్ ఉంటుందని అనుకోలేదు. సీతారామం తర్వాత హాయ్ నాన్న వంటి మంచి స్క్రిప్ట్ దొరికింది. ఈ రెండు సినిమాల తర్వాత నేను చేసే సినిమాల స్పెషల్ గా ఉండాలని అనుకున్నా. అలాంటి స్పెషల్ స్క్రిప్ట్ ను పరశురామ్ గారు నెరేట్ చేశారు. గోవర్ధన్, ఇందూ, బామ్మ ఇతర క్యారెక్టర్స్ మధ్య బ్యూటిఫుల్ గా స్టోరీ ఉంటుంది.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నానని అన్నారు.

# కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు

## రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్–రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ–ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి.



గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు. చిత్రీకరణ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాజాగా మహేష్ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ట్రెండీ లుక్‌లో మహేష్ ఆకట్టుకుంటున్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ వర్కౌట్స్ చేస్తున్నారు. అలాగే రాజమౌళి స్క్రిప్ట్ చేయడంతోపాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారు. ఆర్టిస్టులను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.. ఇక రెండు మూడు నెలల్లో షూటింగ్ పనులు మొదలయ్యే అవకాశాలున్నాయి.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సీపీ అంబర్ కిషోర్ ఝా

### వరంగల్‌లో సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, క్రైం :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు రోజుకి పెరిగి పోతున్న సైబర్ నేరాలను నియంత్రించడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత పోలీస్ స్టేషన్ అవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, వారి ఉచ్చులో పడొద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులతో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, అలాగే మీ సెల్‌ఫోన్లకు వచ్చే లింక్‌లను క్లిక్ చేయడం లాంటివి మానుకోవాలన్నారు. సైబర్ బారిన పడిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక ఏసీపీతో పాటు ఒక ఇన్స్‌స్పెక్టర్, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు, ఎనిమిది మంది కానిస్టేబుళ్ళు సైబర్ నియంత్రణతో పాటు, దర్యాప్తు విధులు నిర్వహిస్తారన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్‌ఫోన్‌తో పాటు సిమ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమములో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారీ, ట్రైనీ ఐపీఎస్ అధికారులు అంకిత్, శుభంనాగ్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్‌తో పాటు ఇతర విభాగాలకు చెందిన ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ ఐలు, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి మహోత్సవం

### అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు






**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 32, 33వ డివిజన్ల పరిధిలోని సిరంగి రాజారాం తోటలో నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ ప్రారంభ కార్యక్రమం మంగళవారం కన్నుల పండువగా సాగింది. ఉదయం గణపతి హోమంతో అంకురార్పన జరిగింది. ఉదయం 8 గంటలనుంచి నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ముఖ్యులను శాలువాలతో సత్కరించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో తుల తూగాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను ఉత్సవ కమిటీ తీసుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల్లో హోమాలు నిర్వహించారు. సాయంత్రం 5గంటలనుంచి జలాదివాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపనుంచి ఆ ఇంటి ఆడపడుచు బిందెలతో నీరు తెచ్చి స్వామి వార్లకు సమర్పించుకున్నారు. ఈ యొక్క బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం సిరంగిరాగారం తోట బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించారు.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేసవి కాలం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. హనుమకొండ జిల్లా పరకాలలోని సామాజిక వైద్యశాలను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వేసవిలో వడగాడ్పుల ప్రభావం ఉండే నేపథ్యంలో సామాజిక ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో అందిస్తున్న ఓపి సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సరిపోను మందుల నిల్వలు ఉంచాలన్నారు. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.
అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక అధికారులను ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామస్థాయిలో తాగునీటి సరఫరా, నిర్వహణపై స్థానిక ఆర్డీవో, పురపాలక కమిషనర్, ఎంపీడీవో, ఎంపీవో, ఇతర అధికారులతో సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కి ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ తాగునీటి సరఫరా, నిర్వహణ కు చర్యలు తీసుకోవాలన్నారు.



# ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన కడియం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్ రావును మంగళవారం హనుమకొండలోని వారి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# సురేఖను కలిసిన ఈఓ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అమ్మవారిపేట సమ్మక్క, సారలమ్మ జాతర కార్యనిర్వహణాధికారి కమళ, జాతర ఆర్గనైజర్ దాసి రాందేవ్ తో కలిసి మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవార్ల బంగారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అమ్మవారి జాతర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఏడు భక్తుల సంఖ్య పెరుగుతున్నందున వారి సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలన్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యం

### మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి

### యూనివర్సిటీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సుబేదారిలోని యూనివర్సిటీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ ఎల్ సౌజన్య పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న క్రీడా పోటీలను మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ఇందులో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నుంచి కబడ్డీ, కోకో, చెస్, క్యారం, బ్యాట్మెంటన్, స్కిప్పింగ్, రన్నింగ్, షాట్ పుట్, 100 మీటర్ రన్నింగ్, సాంస్కృతిక అంశాలు నుంచి సింగింగ్, డాన్స్ కాంపిటీషన్, రంగోలి, మెహందీ, మైమ్, మిమిక్రీ, ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈరోజు జరిగిన షాట్ పుట్, స్కిప్పింగ్ పోటీలలో 80 మంది విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కిప్పింగ్ మొదటి బహుమతి పి.మానస, ద్వితీయ బహుమతి టి.కావ్య, తృతీయ బహుమతి కె.పూజిత సొంతం చేసుకున్నారు. షార్ట్ పుట్ మొదటి బహుమతి ఎన్.మహిత, ద్వితీయ బహుమతి పి.సంగీత, తృతీయ బహుమతి జి.సునీత సాధించారు. ఈ కార్యక్రమంలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ ఎడెల్లి రవీందర్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ కవిత, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ గుగులోతు కవిత, డాక్టర్ జోత్స్న, డాక్టర్ రజిత, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com